# శ్రీ జి. నారాయణరావు

శ్రీ జి. నారాయణరావు ఎనిమిదవ శాసనసభ (1985-1989) స్పీకరుగా 1985వ సంవత్సరం మార్చి 12వ తేదీన ఏకగ్రీవంగా ఎన్నికై 1989వ సంవత్సరము సెప్టెంబరు 26వ తేదీ వరకు ఆ పదవిని నిర్వహించారు.

వీరు 1931వ సంవత్సరము జూన్ 24వ తేదీన కరీంనగర్ జిల్లా జగిత్యాల తాలూకా తిమ్మాపూర్ గ్రామంలో జన్మించారు. వీరు 1959లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన తరువాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి లా డిగ్రీ పూర్తి చేశారు.

శ్రీ నారాయణరావు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌కు మూడుసార్లు వైస్ ఛైర్మన్‌గా, సిటీ సివిల్ కోర్టుల బార్ అసోసియేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు.

1985వ సంవత్సరం ఎనిమిదవ శాసనసభకు రాజధానిలోని మహారాజ్‌గంజ్ నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు. 1985వ సంవత్సరంలో కెనడాలో జరిగిన కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో పాల్గొన్నారు.

శాసనసభ హక్కుల విషయంలో శ్రీ జి. నారాయణరావు నిక్కచ్చిగా వ్యవహరించే వారు. సభామర్యాద ఉల్లంఘన విషయంలో రాజీపడేవారు కాదు. భారత రాజ్యాంగం శాసనసభకు, న్యాయవ్యవస్థకు సంబంధించి స్పష్టమైన అధికార విభజన చేసిందని, ఒకరి అధికార పరిధిలోనికి ఇంకొకరు ప్రవేశించడం ఇరువురికి మధ్య ఉన్న సత్సంబంధాలను దెబ్బ తీసుకోవడమే అవుతుందని, చట్టసభల గౌరవ ప్రతిష్ఠలకు భంగం వాటిల్లినప్పుడు వాటిని ఏ విధంగా పరిరక్షించుకోవాలనేది చట్టసభల పరిధిలోని అంశమని ఈ విషయంలో ఏ న్యాయస్థానం జోక్యం చేసుకునే వీలు లేదని స్పష్టం చేస్తూ 1989 వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన రూలింగు ఇచ్చి శాసనసభ గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింప జేశారు.

శాసనసభ హక్కుల గౌరవ పరిరక్షణలో ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా సాహసంతో వ్యవహరించిన శ్రీ నారాయణరావు భావి తరాలకు ఆదర్శప్రాయులు.